తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
04 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

## మేడ రాజయ్య సేవలు మరువలేనివి..!

❍ ప్రజా సేవలో ఆదర్శంగా నిలిచిన నాయకుడు

❍ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




### కాలనిలో అంబరాన్ని అంటిన
# దసరా సంబరాలు

### రావణాసూరుని దహనం చేసిన శాసన సభ్యుడు మక్కాన్‌సింగ్

యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 03 (జనంసాక్షి) :
పారిశ్రామిక ప్రాంతంలో దసరా పండుగ సంబరాలు అంబరాన్నింటాయి. గురువారం రాత్రి శ్రీవెంకటేశ్వర ఆలయం, హనుమాన్ ఆలయం, శివాలయం, షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన దసరా, రాంలీలా దహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం శాసన సభ్యుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ హాజరై ముందుగా షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన రాంలీలా దహన కార్యక్రమంలో వారు పాల్గొని రావణాసూరుని ప్రతిమను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అతి పెద్దపండుగ బతుకమ్మ, దసరా పండుగలని అన్నారు. ఈ వేడుకలను తెలంగాణ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకుంటారన్నారు. స్థానిక కాంప్లెక్స్ ఆవరణలో ప్రతి సంవత్సరం రాంలీలా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంలో భాగంగా తెలంగాణ పండుగలను ప్రతి ఒక్కరు జరుపుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాలని ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చెడుపై మంచి విజయం జరిగిన నేపథ్యంలో మనం జరుపుకునే విజయదశమి వేడుకలు ప్రతి ఒక్కరి దశ మార్చేలా ఉండాలని కోరుకున్నారు. అలాగే నియోజక వర్గాన్ని అభివృద్ధి పథములోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఆనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో అలరించాయి. రాంలీలా దహన కార్యక్రమంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా సీఐ ఎస్. ప్రసాద్‌రావు, రెండో సీఐ లింగమూర్తి ఆదేశాలు మేరకు పోలీస్ సిబ్బంది, రెస్క్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కండెం సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ మహంకాళి స్వామి, బి. శంకర్‌నాయక్, మారెల్లి రాజిరెడ్డి, గుండెటి రాజేశ్, జక్కుల దామోదర్‌రావు, దేవనపల్లి చక్రపాణి, అయిరెడ్డి సంపత్‌రెడ్డి, సదానందం, వైకే ఫౌండేషన్ సభ్యులు బెల్లంకొండ విజేందర్ రెడ్డి, అరిగెల వెంకటేష్, బండ అరవింద్, పాశం ఓదేలుయాదవ్, కండే వేణుగోపాల్, ఎరవెల్లి సంపత్‌రావు, బండి కుమారస్వామి, కాలని ప్రజలు పాల్గొన్నారు.



### 8వ కాలనిలో అట్టహాసంగా
# విజయదశమీ పూజలు

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 03 (జనంసాక్షి) :**
స్థానిక షాపింగ్ ఆవరణలోగల జమ్మిచెట్టు వద్ద కాంప్లెక్స్ వర్తకులు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం రాత్రి శమీ పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు పలు ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం ఒకరినొకరు జమ్మిఆకును పెట్టుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎరబెల్లి సంపత్‌రావు, బెల్లంకొండ విజేందర్ రెడ్డి, కండె సురేష్, బల్లికొండ రవీందర్, తమ్మిశెట్టి చంద్రప్రకాష్, వెంకటలక్ష్మిరాజం, మిట్టపల్లి సుధాకర్, మంద మహేందర్ రెడ్డి, వైవీ రాంబాబు, ముస్త్యాల సురేష్, బండి కుమారస్వామి, కరుణాకర్ రెడ్డి, మహిళలలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో......
రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్వయంలో గురువారం రెడ్డి భవన్ కార్యాలయ ఆవరణలో అర్చకులు నర్సింహచార్యులు జమ్మి చెట్టు వద్ద పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం రెడ్డి కులబాంధవులందరు ఒకరినొకరు శమి ఆకునుపంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పిన్నింటి రాంరెడ్డి, చల్లా అశోక్‌రెడ్డి, కూర నరేందర్ రెడ్డి, బండ రమేష్ రెడ్డి, మంద మహేందర్ రెడ్డి, రాజిరెడ్డి, సతీష్ రెడ్డి, కాంతాల మల్లారెడ్డి,



తదితరులు పాల్గొన్నారు.

**సిద్ది వినాయక మండపం ఆధ్వర్యంలో...**
కాలనిలోని వరసిద్ది వినాయక మండపం వద్ద జమ్మిచెట్టు వద్ద సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి శమీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరవెల్లి సంపత్‌రావు, మంకు నరోత్తమ్ రెడ్డి, వెంకన్నబాబు, వెగోళపు అరుణ్‌పటేల్, గడ్డం పరేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, వెంకన్న, శ్రీనివాస్, బొట్ల రవి, సెక్యూరిటీ గార్డు రవి, ఆనందచారీ తిరుపతి, పోచయ్య, ఐలయ్య, కస్తూరి నారాయణ రెడ్డి, ఎరవెల్లి సుమ, రమ, మంకు లక్ష్మి, మంద మంజుల, కస్తూరి పద్మ, విజయ, సుష్మా, రాణి, రాధిక, రమాదేవి, పద్మ చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మురళీ చౌక్‌లో....**
విజయ దశమి సందర్భంగా స్థానిక మురళీ చౌక్‌లో కమిటీ ఆధ్వర్యంలో పూజారి జమ్మి పూజా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, ఉద్యోగులు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ విశిష్టత గురించీ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో దసర ఉత్సవ కమిటీ సభ్యులు ఉట్నూరి రాజా బాబు, కార్తీక్, స్వరాజ్, అడ్వకేట్ సదన్ కు మార్, సూర్యప్రకాష్, శ్రీరాములు, రాజానం దచారీ,నర్సయ్య, మహిళలలు పాల్గొన్నారు.

**రాణిరుద్రమదేవీ సర్కిల్‌లో.....**
దసరా ఉత్సవాల సందర్భంగా రాణి రుద్రమదేవీ సర్కిల్‌లో శమి పూజ ఘనం గా నిర్వహించారు. ఆనంతరం జమ్మిఆకు ఒకరినొకరు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మార్గం కమలా కర్, గణపతి, సీహెచ్.కృష్ణ మహిళలలు జ్యోతి, సంధ్య, అనిత, సునిత తదితరులు పాల్గొన్నారు.

### దసరా శమీ పూజలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,అక్టోబర్ 02(జనంసాక్షి) :**
దసరా పండుగ ఉత్సవాలలో భాగంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట గురువారం, విజయ రమణారావు స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చెరువు కట్ట వద్ద ఏర్పాటుచేసిన శమి పూజలో పాల్గొన్నారు. హాజరైన ఎమ్మెల్యేకు దేవాలయ చైర్మన్ పళ్ళ మురళీధర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అంతటిపుష్పలత, ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తలపాగా, శాలువాతో ఎమ్మెల్యే విజయరమణారావును ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయం నుండి రథం ముందు, ర్యాలీగా బయలుదేరి చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన శమీ వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శమీ పూజ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. జమ్మి తీసుకోవడానికి భారీ తోపులాట జరగడంతో ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వారిని



శాంతింప చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ పళ్ళ మురళీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ గజ బీమ్ కార్ జగన్, మాజీ సర్పంచ్ ఐల రమేష్, గరిగే శ్రీనివాస్, అల్లెంకి శ్రీనివాస్, పళ్ళ వాసు, గజ బింకర్ శ్రీనివాస్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, కందుకూరి ప్రకాశరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, పళ్ళ శరత్, పళ్ళ అనిల్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, అల్లంకి అరుణ్, వేద పండితులు శ్రావణ్, అమీరీ శెట్టి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



## గంభీరావుపేట మండల వ్యాప్తంగా..

## ఘనంగా దసరా ఉత్సవాలు..

**గంభీరావుపేట అక్టోబర్ 03 (జనం సాక్షి):**
గంభీరావుపేట మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాల్లో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా పట్టణంలోని శ్రీ సీతారామస్వామి ని శావ ను యువకులు గ్రామస్తులు శ్రీ సీతారామ చంద్రుల సమేతంగా స్వామివారిని గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ జమ్మి చెట్టు వద్దకు చేరుకొని జమ్మి చెట్టు చుట్టూ తిరుగుతూ ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామివారిని శావ ను లాగుతూ సీతారామస్వామి నామస్మరణలతో పట్టణంలో మారుమోగుతాయి స్వామివారికి మహిళలు మంగళారతులు తీసుకువచ్చి మొక్కలు మొక్కుతారు. అనంతరం జమ్మి ఆకును తెంపుకొని అలై బలై చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం దుర్గామాత వద్ద రావణ దహనం చేశారు. దసరా వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై అనిల్ కుమార్. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నర్సాగౌడ్ కమిటీ సభ్యులు నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రావణ దహనం



చొప్పదండి ,అక్టోబర్ 3( జనం సాక్షి):
చొప్పదండిలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం రావణ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాంలీల ఉత్సవంలో చిన్నారుల నృత్య బృందాలచే , కరాటే ప్రదర్శనలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అనంతరం సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి రామబాణాన్ని సంధించి రావణ దహనం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమాన్, మిరాయి సినిమాల మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి , ముఖ్య వక్తగా విచ్చేసిన జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వడ్లూరి ఆంజనేయ రాజు లు మాట్లాడుతూ మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అ న్నారు. రాంలీల లాంటి కార్యక్రమాలు హిందు సంస్కృతి, ధర్మాన్ని కాపాడుతూ హిందువుల్లో చైతన్యాన్ని పెంపొందించడానికి తోడ్పడతాయని, ప్రతి హిందువు తన వంతుగా హిందూ ధర్మ రక్షణ కై పాటుపడాలని అన్నారు. అనంతరం రాంలీల మైదానం అంతా మిరుమిట్లు గొలిపే బాణసంచ పేలుళ్ల మధ్య రావణ దహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, రాంలీల కన్వీనర్ కటుకం మహేశ్, కో-కన్వీనర్ మోలుమురి రమేష్, మాజీ కౌన్సిలర్ లు ఇప్పనపెల్లి విజయలక్ష్మి, చేపూరి హేమ, కొత్తూరి స్వతంత్ర భారతి ఉత్సవ సమితి సభ్యులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేశం, దూస రాము, దండే లింగన్న, మహేష్, సంగ నరేష్, గుండేటి శివ శంకర్, వెంకటరమణ, నిజానపురం చందు, అనుమండ్ల సత్యం, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, అనుకారి సాయిక్రిష్ణ, %వీణ% ఆసీఫ్, గుర్రం సమర్ రెడ్డి, పుదరి మధు, గంగు సంపత్, జాగిరి రాజేందర్, కోటగిరి ప్రశాంత్, బత్తిని మురళి, గుడెల్లి లక్ష్మీపతి, మేడి శ్రీనివాస్, దండే సత్యానందం, మోలుమురి అశోక్, అర్థవెల్లి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదుర్గామాత ఆలయంలో చండీ హెూమం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి జీడీకే.1 అండ్ 3వ గనుల్లో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీదుర్గామాత అమ్మవారి ఆలయంలో వివిధ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రామానికి



ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్ హాజరై అమ్మవారి ఆలయం వద్ద చండి హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ అమ్మవారి దయతో అన్ని గనులు..అధికారులు..ఉద్యోగులు కలిసిమెలసి 9 రోజులు అమ్మవారికి వివిధ పూజ కార్యక్రమాలు చేపట్టారు. అన్నదానాలు కుడా చేశారు. ఆమ్మవారి కృప కటాక్షాలు అందరిపై ఉండాలని ఇదే స్పూర్తితో అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా పనిచేసి సంస్థ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలని, అదేవిధంగా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ యల్.రమేష్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, కర్ణ డిజియం (ఫారె స్ట్), ఏరియా రక్షణ అధికారి సాయిప్రసాద్, మేనేజర్ సుదీర్ జక్కుల్‌వార్, వెల్ఫేర్ ఆఫీసర్ సాయి నిహాల్, పిట్ సెక్రటరి మానాల శ్రీనివాస్, అధికారులు, సూపర్వైజర్లు, అన్ని యూనియన్ల నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



## ఘనంగా దుర్గామాత శోభయాత్ర

**నిజాంసాగర్ అక్టోబర్ 3 (జనంసాక్షి)**
నిజం సాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్రను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి శుక్రవారం రోజు నిమజ్జన కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దుర్గామాత అత్యంత పవిత్రమైన లడ్డు వేలంపాటలో గ్రామస్తులు కోటపోటీగా పాల్గొన్నారు. మల్లూరు గ్రామానికి చెందిన పెద్ది హనుమాన్లు 49వేల కు లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనానికై తరలించారు. గ్రామ మహిళలు కోలాటాలు ఆడుతూ సంబరంగా దుర్గామాతను ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ అధ్యక్షుడు బుడిమ ప్రవీణ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

**శంకరపట్నం అక్టోబర్ 03 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఆముదాలపల్లిలో నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహానికి శుక్రవారం ఘనంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పంబాలపల్లిలో దుర్గామాత శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు, యువకులు నృత్యాలు చేశారు. మహిళలు దాండియా ఆడారు. అనంతరం గ్రామాల్లోని చెరువులో దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ గ్రామంలో దసరా తర్వాతరోజు 10 రోజుల అనంతరం నిమార్జనం చేయడం అనావాయితిగా వస్తుందని నిర్వాహకులు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, మాలాదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్తున్న వృద్ధురాలుకు కౌన్సెలింగ్..

### - భరోసా కల్పించిన సీఐ ఇంద్రాసేనారెడ్డి ..

**గోదావరిఖని, జనంసాక్షి :**



స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి విఠల్‌నగర్‌కు చెందిన వృద్దురాలు శుక్రవారం పిల్లలు పట్టించుకోవడం లేదని..వాళ్లకు నేను భారంగా ఉండటం ఇష్టం లేక..మనస్థాపం చెంది గోదావరి నదిలో దూకిచనిపోవాలని నిర్ణయించుకుంది. ఆటో ఎక్కి డ్రైవర్‌కు గోదావరినది వద్దకు వెళ్లాలని.. చనిపోతానని తెలపగ ఆటో డ్రైవర్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకురాగా రిసెప్షన్ సిబ్బంది వృద్దురాలు ను ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డికి కల్పించారు. సీఐ వృద్ధురాలుకు మేము ఉన్నామని..నీపిల్లలు పట్టించుకోకపోయినా మాతో ఉంచుకుంటామని, చనిపోవడం సమస్య కాదని చెప్పి విఠల్‌నగర్ ప్రాంతంలోని ఒక ప్రజాప్రతినిధి మాట్లాడి వాళ్ల ఇల్లు, కుటుంబం సభ్యుల వివరాలు తెలుసుకొని ఎస్ఐ అనూషను, బ్లూకోల్ట్స్ సిబ్బందిని పంపించి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించామని సీఐ తెలిపారు.

## కమిషనరేట్‌లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు..

### - అహింసే ఆయుధం..అందరికి ఆదర్శం మహాత్ముని జీవితం..

### - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

గోదావరిఖని, జనంసాక్షి :



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులు గాంధీ చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని, గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. దేశ పౌరులు,గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్, రాజేంద్రప్రసాద్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.



# గాంధీ జయంతి ఉత్సవాలు

**ముస్తాబాద్ అక్టోబర్03( జనం సాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గాంధీ జయంతురాలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ చేసినటువంటి సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి,ఎండి సర్వర్ భాష, మాజీ సర్పంచి సుమతి, మనోహర్, శీలం స్వామి, గూడూరు భరత్, తల రాజు, కోడె శీను, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గా మాత శోభాయాత్ర..



**ముత్తారం అక్టోబర్ 03(జనంసాక్షి)**
ముత్తారం మండల కేంద్రంతో ఖమ్మంపల్లి,లక్కారం, అడవిశ్రీరాంపూర్,ఓడేడ్,మచ్చుమ ట గ్రామాలలో దుర్గా నవరాత్రుల సందర్బంగా నెలకొల్పిన దుర్గామాత ను వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేసి శుక్రవారం రోజున అమ్మవారి విగ్రహాలను వివిధ వాహనాలలో అలంకరించి విధులగుండా శోభాయాత్ర నిర్వహించారు.ఈ శోభయాత్రలో దీక్ష స్వాములు మహిళల మంగళహారతులతో డిజే సప్పుడుల మధ్య ఆధ్యాత్మిక చింతన ఉట్టి పడేల దీక్ష స్వాములు మహిళలు నృత్యాలు,కోలాటాలతో శోభయాత్రగా వెళ్ళి గ్రామసమీపంలోని చేరుల్లో నిమర్జనం చేశారు.

## ఘనంగా గాంధీ జయంతి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 03 (జనం సాక్షి) :**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో స్వతంత్ర సమరయోధుడు, జాతి పిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ లో గల గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయిని శంకర్ ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘన నివాళిని అర్పించారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు, వక్తలు అయన చేసిన స్వతంత్ర సమరాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ ఇంగు రాములు, ఏఎంసీ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు, మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్, డీసీసీ కార్యదర్శి కాంత్ రెడ్డి, మాజీ కార్యదర్శి బస్వరాజ్ పటేల్, నాయకులు కొరిమె రఘు, మేకల విఠల్, పుల్లేన్ పీరయ్య, నర్సింగ్ రావు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



విజయదశమి రోజున శ్రీ వేంకటేశ్వర కాలనీలో

# ఆర్ఎస్ఎస్ కొత్త శాఖ ప్రారంభం

**ఆర్ఎస్ఎస్ పవర్ హౌస్ లాంటిది.. తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి..**



కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 03 (జనంసాక్షి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం శ్రీవెంకటేశ్వర కాలనీ బస్తీ (అలుగునూర్) లో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు. అలాగే ప్రప్రదమంగా శాఖ కార్యకలాపాలను శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఘనంగా ప్రారంభించారు. ముఖ్యంగా కాలనీలోని చిన్నారులను భాగస్వామ్యం చేస్తూ శాఖను మొదలుపెట్టారు. ఇట్టి శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆవుల కుమార్ జి. చిన్నారులకు సరదాగా ఆట, పాటలను నిర్వహించి, ఆర్ఎస్ఎస్ గురించి తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలో విజయదశమి రోజున నూతన శాఖ ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందని ఆవుల కుమార్ అన్నారు. శాఖకు హాజరైన స్వయం సేవకులను ఉద్దేశించి ఆవుల కుమార్ మాట్లాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను రక్షించడమే ఆశయంగా డాక్టర్ కేశవ్ రావు, బలి రామ్, పంత్ హెడ్గేవార్ (డాక్టర్ జి) ఆర్ఎస్ఎస్ సంస్థను మహారాష్ట్రలోని నాగపూర్ లో 1925 న విజయదశమి రోజున ప్రారంభించారని తెలిపారు. పదిమంది చిన్నపిల్లలతో మొదలుపెట్టిన ఆర్ఎస్ఎస్ నేడు కోట్లాదిమంది స్వయం సేవకులను కలిగి, దేశ,సమాజ సేవలో అత్యంత ప్రభావిత సంస్థగా మారిందన్నారు. ఈ విజయదశమి కి ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నా శుభ సందర్భంలో శతజయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ కొత్త శాఖ ప్రారంభంలో బాల13మంది, శిశు2, మహిళ15 లతో పాటు తిమ్మాపూర్ మండల ఉప ప్రముక్ కన్నం సాయి కృష్ణ , స్వయం సేవకులు పాల్గొన్నారు.

# మల్లూరు బిఆర్ఎస్ అధ్యక్షుడు కాంగ్రెస్ లో చేరిక

**నిజాంసాగర్ అక్టోబర్ 3 (జనంసాక్షి)**
నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రేంతల రాములు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రేంతల రాములు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీలో తమకు సముచిత న్యాయం లభించనందున ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరినటువంటి వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జూకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నిర్వహించినటువంటి అలై బలై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



ఒంటరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది అంజయ్య, బుడిమ శ్రీనివాస్, గొల్ల హనుమాన్లు , సి డి సి డైరెక్టర్ భాస్కర్, రెడ్డి, బుడిమే మైసయ్య, మల్లారెడ్డి,, బింగి శ్రీధర్, శేఖర్, బుడిమ సతీష్, బండారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ చేయడంతో పాటు రక్తదానం చేయడం అభినందనీయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిది అక్టోబర్ 3 (జనం సాక్షి)**
ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన బాణాల మహేందర్ రెడ్డి బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సులో హెడ్ కానిస్టేబుల్ గా 23 సంవత్సరాలుగా విధులను నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్నాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, డాక్టర్ బాలు తెలియజేశారు.దేశ రక్షణ కోసం ఒకవైపు విధులను నిర్వహిస్తూ,తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో ఐదవ సారి రక్తదానం చేసినందుకు బాణాల మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.గతంలో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు. దేశం కోసం పనిచేస్తూనే మానవత్వాన్ని చాటుతుండం అభినందనీయమని అన్నారు.కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల తరపున అభినందనలు తెలియజేశారు.



# విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలిపిన లోయపల్లి నర్సింగ్ రావు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నయిం కు, కామారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు ఇలియాస్ కి విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు. వారితోపాటు అక్కాపూర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్ బొంబోతుల స్వామి గౌడ్, కామారెడ్డి వ్యవసాయ శాఖ కమిటీ డైరెక్టర్ కొత్త అరవింద్, సొసైటీ డైరెక్టర్లు కిషన్ గౌడ్, బాల్ రాజు, భూపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్, మాజీ ఎంపీటీసీలు, రేణ చంద్రు నాయక్, కడెం నారాయణ, బుద్ధి మల్లయ్య, శ్రీనివాసచారి, మాజీ సర్పంచులు మద్దెల రాజు, లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, దేవిసింగ్, భాస్కర్, సంతోష్, సంతోష్, మాజీ ఉపసర్పంచ్లు లక్యా నాయక్, నవీన్ రెడ్డి, నవీన్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి కెలోత్ స్వామి, మండల పోడు భూముల కమిటీ చైర్మన్ కొమురయ్య, అధ్యక్షులు లక్ష్మీరాజం, పి. నరేష్, వార్డ్ మెంబర్ సంజీవ్, సాయికుమార్ గౌడ్, ఎడ్డయ్య, రమేష్, రాజు నాయక్, సురేష్, శేఖర్ యూత్ నాయకులు రాజు, నరేష్, సన్నీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ లో అట్టహాసంగా ప్రారంభమైన శోభాయాత్ర

### ప్రారంభించిన సబ్ కలెక్టర్, ఏసిపిలు

**బోధన్, అక్టోబర్ 3 ( జనంసాక్షి ) :**
బోధన్ లో గత తొమ్మిది రోజుల నుండి పూజలందుకున్న దేవిమాత నిమజ్జన శోభాయాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్యామ్, ప్రధాన కార్యదర్శి రాజుల దేవి పవన్ కుమార్ దంపతులు, అన్నదాత వరుణ్ లు మొదట అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోధన్ ఏసిపి శ్రీనివాస్, తహశీల్దార్ విఠల్ తో పాటు కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని రథంపై కూర్చోబెట్టారు. అనంతరం అమ్మవారి రథానికి వేద పండితులు గణేష్ మహరాజ్, మహేష్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసిపి శ్రీనివాస్, తహశీల్దార్ విఠల్, పట్టణ సీఐ వెంకటనారాయణ, కమిటీ అధ్యక్షులు శ్యామ్, ప్రధాన కార్యదర్శి రాజుల దేవి పవన్ కుమార్, నాయకులు హరికాంత్ చారి, రుద్ర సత్యనారాయణ, బీర్కుర బుజ్జి, మాసుల శ్రీనివాస్, అంకు దాము, గుమ్ముల అశోక్ రెడ్డి, వినోద్ పట్వారీ, ట్రాన్స్ కో ఏఈ నాయిని కృష్ణ, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# హింసతో ఏది సాధించలేము..!

✧ అహింసా మార్గమే గొప్పది..!
✧ గాంధీ ఆశయాలను కొనసాగించాలి
✧ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
✧ ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :**
హింస మార్గంతో ఏది సాధించలేమని, అహింసా మార్గంలో ఏదైనా సాధించవచ్చని చాటి చెప్పిన గొప్ప మహోన్నత స్వాతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న అన్నారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంతటి అన్నయ్య గౌడ్, దన్ నాయక్ దామోదర్ రావు, పన్నాల రామన్న మాట్లాడుతూ మహాత్మా గాంధీ తన అహింస మార్గం ద్వారా స్వాతంత్ర్య సమ పార్జనలో సఫలీకృతుడు అయ్యారని తెలిపారు. గాంధీ ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు వచ్చి అహింస మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. హింసతో ఏది సాధించలేమని, నిరూపించే సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. దేశ స్వాతంత్రాన్ని సాధించడంలో గాంధీజీ చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు.అలాంటి గొప్ప వ్యక్తి జయంతి వేడుకలు సుల్తానాబాద్ లో ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని, మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, ప్రముఖ వ్యాపారి పల్ల మురళీధర్, మాజీ యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, నాయకులు మాజీ ఎంపీటీసీ పల్ల సురేష్, అమీరిశెట్టి రాజలింగం, పొన్నం చంద్రయ్య గౌడ్, అబ్దుల్ మతీన్, కామ సంజీవ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 19 న శృంగేరి పీఠాధిపతి రాక..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనంసాక్షి).**
ఈనెల 19 న శృంగేరి పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారత తీర్థనంద స్వామి విజయ యాత్రలో భాగంగా వేములవాడకు రానున్నారు. 20 వ తేదీన రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా గత 15 రోజుల క్రితం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో, అర్చకులు శృంగేరి పీఠానికి వెళ్ళి రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా పలు సూచనలు సలహాలు ఇచ్చేందుకు వేములవాడకు రావాలని కోరాగా శ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి వేములవాడకు వస్తున్నారు.వారు రాజన్న ఆలయ అభివృద్ధి పనులలో పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నారు. ఇప్పటికే స్వామి వారు ఆలయ అభివృద్ధి నమూనా చిత్రాలను పరిశీలించినప్పటికీ స్వయంగా ఆలయంలో చేపట్టే అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వస్తున్నారు.

# రమేశ్‌పటేల్‌కు ఇంటికి ఎమ్మెల్యే మక్కాన్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పాలకుర్తి మండలం రామారావుపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుప్పాల రమేష్‌పటేల్ నివాసానికి వెళ్లి, ఆయన నానమ్మ సుంకు పుప్పాల రాంబాయి అనారోగ్యం కారణంగా మృతిచెందిన దుఃఖవార్త తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ,వారి ఆత్మకుశాంతి కలిగించాలని ఆకాంక్షించారు.





# అంగరంగ వైభవంగా దుర్గామాత ఊరేగింపు

### భరతనాట్యం చేసిన కళాకారులను సత్కరించారు



వీణవంక అక్టోబర్ 3 (జనం సాక్షి)
వీణవంక మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గామాత సన్నిధిలో చిన్నారులు చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి మండపంలో భరతనాట్యం చేసిన చిన్నారులకు దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు నాట్య కళాకారులు నదికొండ అధిత రెడ్డి,కొమ్మిడి శాన్విక రెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చీరలను,కలశం వేలంపాట నిర్వహించారు.గ్రామస్తులు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే దుర్గామాత ను నవరాత్రి ఉత్సవాల భాగంగా చివరి రోజునా పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు.గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ దుర్గామాత ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యాలతో అష్ట ఆశ్చర్యాలతో ఉండాలని దుర్గా దేవికి వేడుకున్నారు.దాతలు గుడిపాటి రాంరెడ్డి,వీరారెడ్డి,ముక్క శివకుమార్, పలువురు ఉత్సవాలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామ్‌లీలా మహెూత్సవం

**రాణి రుద్రమదేవి గ్రౌండ్‌లో భక్తుల ఉత్సాహంతో ఆధ్యాత్మిక సందడి**





**మంథని, (జనంసాక్షి) :**
దసరా మహెూత్సవ సందర్భంగా సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి గ్రౌండ్‌లో సింగరేణి కంపెనీ సహకారం మరియు ఐఎన్టియూసి, ఏఐటీయూసీ కార్మిక యూనియన్ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఘనంగా రామ్‌లీలా మహెూత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమన్నీ ఐఎన్టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, కేంద్ర కార్యదర్శి ఎల్లంకి రామారావు మరియు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వై.వి. రావు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఎమ్మార్సిరెడ్డి నేతృత్వంలో వివిధ కమిటీ నాయకులు సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం సుధాకర్ రావు మరియు ఏఎల్పీ జిఎం కొలిపాక నాగేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం కార్మిక యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. సింగరేణి సహకారం, యూనియన్ల భాగస్వామ్యం వలన రామ్‌లీలా ఘనంగా సాగింది. కార్మికులు, కుటుంబాలు అందరూ ఈ ఉత్సవాన్ని ఆనందంగా చూసే అవకాశం పొందారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై, ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. భక్తుల ఉత్సాహం ఈ సంప్రదాయాన్ని కొనసాగించడానికి స్ఫూర్తిగా ఉందనీ తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఐ ఎన్ టి యు సి , ఏఐటీయూసీ వివిధ కమిటీల నాయకులు, కార్యకర్తలు , పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# శమీ పూజలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి

**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 3 జనంసాక్షి...**
మండలంలోని చిన్న ఆత్మకూరు గ్రామంలో విజయదశమి దసరా పండుగ సందర్భంగా ఆనవాయితీ ప్రకారం గురువారం సాయంత్రం జరిగిన ఆయుధ పూజ అనంతరం గ్రామంలోని పోచారం ప్రధాన కాలువ సమీపంలో నిర్వహించిన శమీ పూజ కార్యక్రమంలో నాగిరెడ్డి పేట మండల మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.అంతకు ముందు గ్రామంలోని కళాకారులు,కోలలతో వేసే జడకొప్పు ఆటలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలు అందరూ కలిసి దసరా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆటపాటలతో సంతోషంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి అన్నారు.అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలందరూ దసరా పండుగను విజయవంతంగా జరుపుకున్నారు.ప్రజలందరూ నూతన వస్త్రాలను ధరించుకొని ఊరేగింపుగా ఊర చివరకు వెళ్లి జంబి కొట్టి ఒకరినొకరు అలాయ్ బలై తీసుకున్నారు.శమీ పూజ కార్యక్రమంలో కులకర్ణి కిషన్ రావు,చంద్రశేఖర్ రావు,గ్రామ మాజీ ఎంపీటీసీ మోతే శ్రీనివాస్,గ్రామస్తులు సత్యనారాయణ,సందిల మల్లయ్య,మహిపాల్ గ్రామస్తులు పాలొన్నారు.

# దేశానికి స్వాతంత్య్రం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీజీ

**గాంధీజీ విగ్రహానికి నివాలర్పించిన సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని, (జనంసాక్షి) :**
ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతి సంధర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని లోని గాంధీజీ విగ్రహానికి సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పూల మాలవేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలు గాంధీజీని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలని అన్నారు. ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రయాణం వందకు వంద శాతం గాంధీ చూపిన శాంతియుత మార్గంలో సాగుతుందని, గాంధీ చెప్పిన ప్రతి మాటను ఆచరిస్తున్న వ్యక్తి శ్రీధర్ బాబు అని అన్నారు. అటువంటి శ్రీధర్ బాబు నాయకత్వంలో తామంతా పనిచేస్తున్నందుకు గర్విస్తున్నామని అన్నారు. గాంధీ చూపిన మార్గంలో, శ్రీధర్ బాబు నాయకత్వంలో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మంథని పట్టణ అధ్యక్షులు పోలు శివ, మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు, ఆర్టి ఏ మెంబర్ మంథని సురేష్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, కొత్త శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పర్షవేన మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్, ఆకుల కిరణ్, సదానందం, మాజీ కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య, వికే రవి, నాయకులు పేరవేణ లింగయ్య యాదవ్, అక్కపాక సది, ఐసాన్, ఇసంపల్లి శ్రీనివాస్, తోకల మల్లేష్, జనగాం సడవలి, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# మేడ రాజయ్య సేవలు మరువలేనివి..!

- ప్రజా సేవలో ఆదర్శంగా నిలిచిన నాయకుడు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :**
స్వర్గీయ మాజీ సర్పంచ్ మేడ రాజయ్య సేవలు మరువలేనివని మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం గోపాల్‌పూర్ మాజీ సర్పంచ్ మేడ రాజయ్య వర్ధంతి సందర్భంగా గ్రామంలోని రాజయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ రాజయ్య నిస్వార్థ రాజకీయ నాయకుడని, తనకు అవకాశం కల్పించిన ప్రజలకు సేవ చేయాలనే తపనతో ముందుకు సాగిన గొప్ప నాయకుడి అన్నారు. ఐదుసార్లు సర్పంచ్‌గా ఎన్నికైన ఆయన ఉన్న ఊరికి మేలు చేయాలని ఎంతో తపన పడ్డాడని ఆయన సేవలను కొనియాడారు. గ్రామాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడని అలాంటి నాయకుడు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజా సేవలో మేడ రాజయ్య ఆదర్శమని, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

# వీణవంక లో అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు

**యఫ్ టీవీ అధినేతపాడి ఉదయ్ నందన్ రెడ్డి..**



వీణవంక అక్టోబర్ 2 (జనం సాక్షి) వీణవంక మండల కేంద్రంలో గురువారం రోజు యఫ్ టీవీ అధినేత సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి వీణవంక మండల కేంద్రంలోని వారి స్వగృహంలో వేద పండితులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకల్లో భాగంగా శమీ వృక్షాన్ని ప్రతిష్టిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమంలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి,గ్రామ ప్రజలు వివిధ కులాల పెద్దలు షమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు జమ్మిని తీసుకుని ఒకరి ఒకరు పరస్పరంగా అభినందనలు తెలుపుకున్నారు.పాడి ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువు ద్వారానే మహిళా సాదరికత తోనే మహిళలకు సమాన అవకాశాలు కల్పించవచ్చని వారు పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ప్రతి పనిలో విజయం సాధించాలని వారుకోరుకుంటూ వీణవంక గ్రామ ప్రజలందరికీ హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ విజయ దశమి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జెడ్పిటిసి దసారపు ప్రభాకర్,వెన్నంపల్లి నారాయణ,ఆయిత రాంబాబు, అల్లంకి నాగన్న,సమ్మిరెడ్డి,మంతెన శ్రీధర్,సమిండ్ల చిట్టి,అమృత ప్రభాకర్,మొహమ్మద్ అబ్దుల్ కరీం,వేణు సందీప్,మొహమ్మద్ అబ్దుల్ అఫ్రోజ్,మొహమ్మద్ ఆసిఫ్, మొహమ్మద్ అవేజుద్దీన్,కూచనపెల్లి సాంబయ్య,మోటం వెంకటేష్,మోటం విష్ణు,రాయిశెట్టి కుమార్,దాసారపు సమ్మయ్య,రాజు,అశోక్,రాజేష్,తాళ్ల పెల్లి నాగరాజ్,తాటికొండ శివకుమార్, నీల సుదర్శన్,రాజయ్య,తాళ్ల పెల్లి కుమారస్వామి,తోట్ల రాకేష్,సిరిగిరి శేఖర్,పస్తాం కుమార్,రెడ్డిరాజుల భాస్కర్,పోచయ్య,వీణవంక గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## శోభాయాన మనంగా సాగిన ఎడపల్లి దేవి శోభాయాత్ర



**ఎడపల్లి, అక్టోబర్ 3 ( జనంసాక్షి )**
గత తొమ్మిది రోజుల నుండి పూజలందుకున్న దేవిమాత నిమజ్జన శోభా యాత్ర ఎడపల్లిలో శోభాయ మానంగా సాగింది. సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనిరుధ్ గౌడ్, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి బర్దీపూర్ రాకేష్, ప్రతినిధులు న్యావనంది రాజు, మల్లెపూల శ్రీనివాస్, సిరిశెట్టి సంతోష్ తదితరులతో పాటు భక్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్ లో అన్నదానం



సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :
దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శుక్రవారం వాసవి మాత దేవాలయం, దుర్గామాత శోభయాత్ర... దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి సత్తెమ్మ రామ్మూర్తి దంపతులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సిద్ధంశెట్టి హేమ శ్రీ ఆంజనేయులు దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అంతకుముందు దుర్గాదేవి వద్ద వాసవి మాత దేవాలయంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కొమురవెల్లి రామ్మూర్తి , సిద్ధంశెట్టి ఆంజనేయులు దంపతుల కు ఆర్యవైశ్య సంఘం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గురువారం వాసవి మాత దేవాలయంలో శమీ పూజ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా జమ్మి ఆకులు ఒకరికి ఒకరు అందజేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 02(జనంసాక్షి) :**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ తిప్పరాజు రమేష్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ, మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించ వచ్చున్నారు.అనంతరం గాంధీ నగర్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘణ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,దన్నాయక్ దామోదర్ రావు, అనుమాల బాబురావు, ఉట్ల వరప్రసాద్, పల్ల సురేష్, తొర్రి కొండ,ప్రభాకర్, న్యాతరి శ్యామ్ సుందర్,కాసర్ల రాజమౌళి, మున్సిపల్ మేనేజర్ అలీమొ ద్దీన్, ఏఈ రాజ్ కుమార్, సిబ్బంది రమేష్,వార్డు ప్రజలు,మున్సిపల్ సిబ్బంది,పలువురు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం, మండలంలోని తణుకుల గ్రామంలో ఏర్పాటు చేసిన,దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో, దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్రమైన శరన్నవరాత్రులలో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని, సకల శుభాలు పొందాలనీ,తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని జగన్మాతను వేడుకొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అమ్మవారి ఆశీస్సులతో మంచి జరగాలి" అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మైలారం నారాయణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ కొమ్మిడి వెంకట్రాంరెడ్డి ,గరిగంటి కుమార్ బాబు, వడ్లకొండ ఎల్లస్వామి, కర్రే కుమార్,మాచర్ల అశోక్,గుర్రం శివ, కర్రే రమేష్, మద్దెల రాజేశం, కొండపల్కల సతీష్ ,పురోహితులు కాండూరి వాసయ్య,గురుమూర్తి సంతోష్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :**
మండలంలోని కాట్నపల్లి సమీపాన ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన.అమ్ముల అరవింద్ (22 )సం ల యువకుడు ట్రాక్టర్ లో కట్టెలు వేసుకొని సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రి నగర్ లో ఉన్న మేనమామ ఇంటికి వస్తుండగా కాట్నపల్లి సమీపాన రాజీవ్ రహదారి వద్ద కుక్క అడ్డు రావడంతో కుక్కను తప్పించేందుకు ప్రయత్నించడంతో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి అక్కడికక్కడే మృతి చెందాడని మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు మృతుని. తండ్రి అమ్ముల శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## శివాలయానికి ఏసి బహుకరించిన రాజశేఖర్ దంపతులు

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :**



దసరా పండుగను పురస్కరించుకొని, సుల్తానాబాద్ పట్టణానికి చెందిన అయిగల రాజశేఖర్ సరిత దంపతులు స్థానిక శివాలయానికి తమ సొంత డబ్బులు వెచ్చించి ఏసీ ని బహుకరించారు. ఈ సందర్భంగా శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ మాట్లాడుతూ రాజశేఖర్ సరిత దంపతులను భగవంతుడు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ తో పాటు, ఆలయ అర్చకులు వల్ల కొండ మఠం మహేష్, వల్ల కొండ మఠం రమేష్ తో పాటు శివాలయ భక్తులు పాల్గొన్నారు.

# పూసాలలో ఘనంగా జమ్మి శమీ వేడుకలు

### - దసరా వేడుకలలో పాల్గొన్న బిజెపి నేత మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ పూసాల హనుమాన్ నగర్ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం లో విజయదశమి జమ్మి శమీ వేడుకలు లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జమ్మిపూజ కార్యక్రమానికి పుర ప్రముఖులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని,అనంతరం పలువురు మాట్లాడుతూ చెడుపై మంచిని సాధించిన, విజయానికి సంకేతంగా జరుపుకునే ప్రత్యేకమైన పండగ దసరా పండుగని అన్నారు.ఒక అపురూపమైన ఈ దసరా విజయదశమి మనందరి జీవితాలు సుఖ సంతోషాలు నింపాలని ఆ దుర్గామాత కటక్షంలో, ప్రజలందరూ సుభిక్షంగా, సుఖసంతోషాలతో, రైతులందరికి పంటల సమృద్ధిగా పండాలని, ఆడబిడ్డలు అందరూ కూడా సంతోషంగా ఉండాలన్నారు.పండగ ఎంతో ప్రత్యేకమైనది కాకుండా సబ్బండ వర్ణాల ఐక్యతకు ఊరంతా కలిసి చేసుకునే పండగ దసరా పండగన్నారు. అనంతరం ఒకరినొకరు జమ్మి పెట్టుకొని అలైబలై తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి, బిజెపి నేత,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం, మాజీ వార్డ్ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కంకణాల ఆశాలు, మాజీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఉస్తేం రవి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ ఉస్తేం లక్ష్మీనారాయణ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం డైరెక్టర్ గడ్డం శంకర్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం డైరెక్టర్ చొప్పరి సుమన్, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్, మేకల రాజయ్య, కోయ్యడ రమేష్,చొప్పరి లక్ష్మీరాజం, గుర్రాల కైలాసం, గుర్రాల కిరణ్,గుర్రం కనక భూషణం, జూలూరి రాజమౌళి లక్ష్మీకాంతం, జూలూరి నాగరాజు వడాల శేఖర్,కొలిపాక రమేష్,బండిశ్రీనివాస్, చొప్పరి రాజు,గొల్లపల్లి లక్ష్మీనారాయణ, బండి నరసయ్య, బండి కనకయ్య,బండి సురేష్, పూసాల రాజు, బండి సంపత్,కంకణాల





శ్రీనివాస్, పూసాల సంతోష్, జూలూరి సత్యనారాయణ, వైద్య సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ అందరీ జీవితాలలో విజయాలు నింపాలి - ప్రసన్న హరికృష్ణ

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :**
దసరా పండుగ అందరిజీవితాలలో విజయాలు నింపాలని ఎమ్మెల్సీ అభ్యర్థిగాపోటీచేసిన, ప్రసన్న హరికృష్ణ వేడుకొన్నారు. గురువారం దసరా పండుగ ను పురస్కరించుకొని మండలంలోని గర్రెపల్లి మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ తో కలిసి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పలు దుర్గామాత మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ దుర్గామాత దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పడాల అజయ్ గౌడ్, మాజీ సర్పంచ్లు సత్యనారాయణ రావు, బొల్లం లక్ష్మణ్, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ కల్లేపల్లి జానీ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాజకుమార్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకన్న పటేల్, మాదాసు సంపత్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

